అయ్యప్ప దర్శనానికి వెళ్తూ భక్తుడి దుర్మరణం

- ఆంధ్రప్రదేశ్‌లోని పెనుకొండ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ
- చికిత్స పొందుతూ మృతి

హరీశ్

వేములవాడ, నవంబర్ 9 : అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు వేములవాడ నుంచి శబరిమలై వెళ్తున్న ఓ అయ్యప్ప మాల ధారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని భగవంతరావునగర్‌కు చెందిన వంగపల్లి హరీశ్ (28), మరో తొమ్మిది మంది గత నెల 17న వేములవాడ నుంచి శబరిమలైకి మహాపాదయాత్రగా బయలుదేరారు. శనివారం వేమువజామున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పెనుగొండ వద్ద రోడ్డుపై పాదయాత్రగా వెళ్తుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమీపంలోని కర్ణాటక రాష్ట్రంలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. హరీశ్ వేములవాడలో టైల్స్ పనిచేస్తు జీవిస్తున్నాడు. తండ్రి రాజేశం చిన్నప్పుడే మృతి చెందగా, తల్లి పద్మ పెంచి పెద్ద చేసింది. హరీశ్‌కు ఒక తమ్ముడు ఉండగా, కూలీ పనిచేస్తు జీవిస్తున్నాడు. హరీశ్ మృతితో భగవంతరావునగర్‌లో విషాదం నెలకొంది.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: JANGAON

O.S NO 46 OF 2013

Between:
Koyalkar Mallesham & Others ...Plaintiffs
AND
Koyalkar Shankar & Others ...Defendants
To,
D6. Koyalkar Janabai, W/o Mohanlalji, Age: 61 years, Occ: House-hold, R/o H.No.8-2-14, Siricilla Town and dist.

NOTICE

Please take notice that the above named plaintiffs have filed the above suit against you and others for partition and separate possession, the Hon'Ble court issued summons/notices to your residential address, but the same has returned with the endorsement door locked, due to that the said summons/notices were returned and un served to you, the above suit is posted for your appearance In the above said court on 26-11-2024 by 10:30 a.m. in person or by an advocate. If you failed to attend to the said court on the said date, the matter will be heard and determined ex-parte.

(By the order of the Hon'ble court)
Sd- **D. HARIPRASAD YADAV**
Advocate - Jangaon Town & Dist
Cell No.: 98490 62129

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★**Supervisors, Sales Exicutives,** Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

HOUSE FOR SALE

★**Hyd. ఆల్వాల్: 100 గజాలు W/F,** ఇండిపెండెంట్ ఇల్లు G/F, 1-BHK, N/E-డోర్, వాస్తు, మంజీరా & బోర్, KNR హైవే హాఫ్ Km., క్లియర్ టైటిల్ @ 72 లక్షలకే. ఓనర్: 9701473704.
NT-339316

CHANGE OF NAME

★**Bheemari Naresh** S/o. Achmaipally Balnarsu, Mother Name Achmaipally Kanakalaxmi, H.No: 6-53/1, Lingannapet, Gambhiraopet mandal, Rajanna Sircilla Dist, my Father & Mother surname was changed to **Bheemari Naresh S/o Bheemari Balnarsu, Bheemari Kanakalaxmi (Mother)**
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

భక్త జన సంద్రం.. రాజన్న ఆలయం

- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- కార్తీకదీపాలు వెలిగించిన మహిళలు

మొక్కులు చెల్లించుకుంటున్న భక్తురాలు

ఆలయంలో భక్తుల సందడి

వేములవాడ టౌన్, నవంబర్ 9 : రాజన్న ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం భక్తులు ధర్మగుండంలో స్నానాలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. కోడెమొక్కులు చెల్లించుకున్నారు. బెల్లం పచ్చిపెట్టారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు ఆలయం ఎదుట కార్తీక దీపాలు వెలిగించారు. రాజన్నను దాదాపు 25 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి వివిధ ఆర్జిత సేవల ద్వారా సుమారు రూ. 18 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు.

ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై భక్తిసంగీతం ఆలపిస్తున్న సంగీత కళాకారులు

సామూహిక కార్తీకదీపోత్సవం

ఆలయ అధికారుల ఆదేశాల మేరకు.. కార్తీకమాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సామూహిక కార్తీకదీపోత్సవం నిర్వహించారు. ఆలయ ఈవో వినోద్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ఓపెన్‌స్లాబ్ నమిలకొండ జయంత్, వెంపటి సంతోష్ భక్తి సంగీతంతో శ్రోతలను ఆనందింపజేశారు. దీపోత్సవం కనుల పండువలా నిర్వహించారు. ఆలయ అధికారులు, వేదపండితులు పాల్గొన్నారు.

రాశిగుట్ట ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేద్దాం

- యూపీ ఫారెస్టు కార్పొరేషన్ రిటైర్డ్ డీఎల్ఎం లక్ష్మీరాజం
- వీర్నపల్లిలో 'నా ఆత్మీయులతో నా మాట' కార్యక్రమానికి హాజరు

మాట్లాడుతున్న రిటైర్డ్ డీఎల్ఎం లక్ష్మీరాజం

వీర్నపల్లి, నవంబర్ 9 : రాశిగుట్ట ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేద్దామని యూపీ ఫారెస్టు కార్పొరేషన్ రిటైర్డ్ డీఎల్ఎం తాళ్ల లక్ష్మీరాజం అన్నారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన 'నా ఆత్మీయులతో–నా మాట' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాశిగుట్టపై లెటరైట్ శిలలు ఉన్నాయని, పలు పరిశోధనల్లో వెల్లడైందని, అధిక ఉష్ణోగ్రత, వర్షపాతంతో పలు మార్పులు సంభవిస్తాయన్నారు. శిలలు ఆక్సీకరణం చెందడంతో గుల్లలు గుల్లలుగా స్పంజి వలే తయారవ్వడంతో ప్రజలు కొత్త అనుభూతిని పొందుతున్నారన్నారు. ఎన్నో ఏండ్ల కింద సహజసిద్ధంగా ఏర్పడిన రాశిగుట్టపై అయుర్వేదానికి వాడే వనమూలికలు ఉన్నాయన్నారు. గుట్టపై ఉన్న దాసాంజనేయ స్వామి దర్శనానికి రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతుందన్నారు. రాశిగుట్టను ఏకోటూరిజం స్పాట్‌గా గుర్తించేలా ప్రభుత్వం ఒత్తిడి తీసుకువద్దామని తెలిపారు. మండల ప్రజలు ఐక్యంగా ఉండేలా, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిద్దామని వెల్లడించారు. సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి, మాజీ ఎంపీటీసీ అరుణ్‌కుమార్ ఉన్నారు.

అమ్మవారి ఆలయంలో పుస్తెలు చోరీ

ముస్తాబాద్, నవంబర్ 9 : మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చొరబడి అమ్మవారి పుస్తెలు చోరీ చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కాగా, శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు వచ్చి ఆలయ పరిసరాలను పరిశీలించారు.

సర్వేపై సారథి కళాకారుల కళాప్రదర్శన

ముస్తాబాద్, నవంబర్ 9 : మండలంలోని తెర్లమద్దిలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడ్మల శ్రీధర్‌రెడ్డి కళాబృందం సమగ్ర సర్వేపై కళాప్రదర్శన ఇచ్చారు. సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ శ్రీధర్ రెడ్డి, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తూకంలో మోసం.. రైస్‌మిల్లర్లతో రైతుల వాగ్వాదం

కోనరావుపేట, నవంబర్ 9 : ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసి మిల్లులకు తరలించగా 5 క్వింటాళ్ల తరుగు వచ్చిందని రైతులు రైస్ మిల్లర్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. ఈ ఘటన మండలంలోని కొలనూర్‌లో జరిగింది. గ్రామానికి చెందిన పెద్ది వెంకటేశం పరుస మల్లయ్య, తొత్తల్ల మల్లయ్య రైతులు కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించగా, ముగ్గురు రైతుల ధాన్యం 916 బస్తాలయ్యాయి. దీంతో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తూకం వేసిన బస్తాలను లారీలో లోడ్ చేసి, వెంటనే నాగారం గ్రామంలోని సరస్వతి రైస్‌మిల్లుకు తరలించారు. రైస్ మిల్లు నిర్వాహకులు ధాన్యం బస్తాలను వే బ్రిడ్జి ద్వారా తూకం వేసి, మూడు క్వింటాళ్ల ధాన్యం తక్కువగా వచ్చిందని లారీని అన్‌లోడ్ చేశారు. సమాచారం తెలిసిన రైతులు మిల్లుకు వెళ్లి మిల్లు యజమానులతో తరుగు ఎలా వచ్చిందని వాగ్వాదానికి దిగారు. అలాగే అదే గ్రామానికి చెందిన మరో లారీలో పెద్ది రాజు, పెద్ది పర్శరాములు, గంగుల వెంకటేశం రైతులు 944 బస్తాల వరిధాన్యంను కనగర్తి గ్రామంలో మారుతి మిల్లుకు తరలించగా, 5 క్వింటాళ్ల ధాన్యం తరుగు వచ్చిందని సూచించారు. దీంతో సదరు రైతులు మిల్లు నిర్వాహకులతో తరుగు ఎలా వచ్చిందని వాగ్వాదానికి దిగారు. దీంతో సెంటర్ నిర్వాహకులు అక్కడికి చేరుకొని కొనుగోలు కేంద్రంలో ఎలక్ట్రానిక్ కాంటా సరిగా చూపడం లేదని చెప్పారు. దీంతో సదరు రైతులు ఆందోళన దిగారు. మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులు కలిసి తూకంలో రైతులను మోసం చేస్తున్నారని వాపోయారు. కాంటాలు సరిగా లేక రైతు లు ఇబ్బందులను గురిచేయడమేంటని ప్రశ్నించారు. ఈ విషయమై సెంటర్ నిర్వాహకుడు అరుణ్‌ను వివరణ కోరగా, సెంటర్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ కాంటా సరిగా లేనందున తూకంలో తేడా వచ్చిందని చెప్పారు. రైతు లు అందోళన చెందవద్దని సూచించారు.

కొలనూర్‌లో అందోళన చేస్తున్న రైతులు

రైతులను ఇబ్బంలు పెట్టొద్దు : ఎమ్మెల్యే

బోయినపల్లి, నవబర్ 9 : ధాన్యం కొనుగోలు చేయడంలో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని చొప్పదండి ఎమ్మెల్యే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శనివారం మండలంలోని తడగొండలో, బోయినపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు పోన్ చేసి మాట్లాడారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయక నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు చెప్పారు. ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్ యాదవ్, జిల్లా నాయకులు రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమణరెడ్డి ఉన్నారు.

అతివేగంగా.. ఇల్లీగల్‌గా..

- మట్టి, ఇసుక రవాణా
- ట్రిప్పర్, ట్రాక్టర్ సీజ్

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 9 : ప్రమాదకరంగా, అతివేగంగా వాహనాలను నడుపుతూ మట్టి, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వాహనాలను సీజ్ చేసి, ఆఫీసుకు తరలించినట్లు తహసీల్దార్ రాంచందర్ తెలిపారు. శుక్రవారం రాత్రి నారాయణపూర్‌నకు చెందిన మూడు ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా నింపుకొని వేగంగా రవాణా చేస్తున్న వ్యక్తులను స్థానికులు నిలదీసి అధికారులకు సమాచారం అందజేశారు. అలాగే శనివారం అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రిప్పర్‌ను ఆర్ఐ శ్రావణ్ పట్టుకున్నారు. నాలుగు వాహనాలను పట్టుకొని సీజ్ చేసి, తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు ఎంఆర్‌వో రాంచందర్ తెలిపారు.

తహసీల్ ఆఫీసులో పెట్టిన ట్రిప్పర్

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

కలెక్టరేట్, నవంబర్ 9 : జిల్లాలో హౌస్ లిస్టింగ్ పూర్తి చేసుకొని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లతో సర్వే ప్రక్రియను పకడ్బందీగా నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం నుంచి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడీవోసీ కార్యాలయం నుంచి పాల్గొన్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులతో సమావేశం నిర్వహించారు. సందేహాలకు తావు లేకుండా ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 9: బండలింగంపల్లిలో తాళం వేసిన పలు ఇండ్లలో చోరీ జరిగిన ఘటన శనివారం వెలుగు చూసింది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన మాచర్ల నర్స వ్వ ఇంట్లో రూ.7 వేలతో పాటు 40 తులాల వెండి ఆభరణాలు దోచు కెళ్లినట్లు తెలిపారు. అలాగే జంగ తిరుపతిరెడ్డి ఇంటిలో బీరువా పగుల గొట్టి ఏమీ దొరక్కపోవడంతో బట్టలు, సామాను చింద రవందరగా పడేసి వెళ్లగా, దుమాల శివారులోని ఓ దుకాణంలో సైతం చోరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు జరిగిన ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు.

సమగ్ర సర్వే బహిష్కరణ

సమస్య పరిష్కారం అయ్యేవరకు సహకరించేదిలేదన్న వెంకట్రావుపల్లి గ్రామస్తులు

సమగ్ర సర్వేను అడ్డుకుంటామని పంచాయతీ కార్యదర్శికి తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న వెంకట్రావుపల్లి గ్రామస్తులు

ఇల్లంతకుంట, నవంబర్ 9 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గ్రామస్తులు బహిష్కరించారు. తమ గ్రామ శివారు సమస్యను పరిష్కరించే వరకు సర్వేకు సహకరించేదిలేదన్న స్పష్టం చేశారు. ఈ మేరకు తీర్మాన పత్రాన్ని శనివారం గ్రామ పంచాయతీ కార్యాదర్శి చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గొల్లపల్లి గ్రామ పంచాయతీ నుంచి వెంకట్రావుపల్లి 2018లో నూతన గ్రామ పంచాయితీగా ఏర్పడిందని, ఓటరు జాబితా ప్రకారం రెవెన్యూ సరిహద్దు నిర్ణయంలో సమస్య ఏర్పడి ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని తెలిపారు. దానిని వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమగ్ర సర్వే బహిష్కరణకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ ఫారుక్ సాయంత్రం 6గంటల తర్వాత గ్రామానికి చేరుకుని ప్రజలకు సర్ది చేప్పే ప్రయత్నం చేయగా, తమ సమస్య పరిష్కారం అయ్యేదాకా సర్వేకు సహకరించేది లేదని తేల్చి చెప్పారు. దీంతో అధికారులు వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనగోని మమత, మంద సుశీల, నాయకులు యాదగిరి, లింగయ్య, అనిల్, సత్యం పాల్గొన్నారు.

సీఎంఆర్ గడువు పొడిగించే ప్రసక్తే లేదు

- సకాలంలో అందించాల్సిందే
- మిల్లర్లతో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): సీఎంఆర్ గడువులోగా అందించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ రైసు మిల్లర్లను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో శనివారం పారాబాయిల్డ్, రారారైస్‌మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీలోగా అందజేయాలని, మళ్లీ గడువు పెంచే ప్రసక్తే ఉండదని స్పష్టం చేశారు. గడువులోగా ఇవ్వని రైసుమిల్లర్లపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సీఎంఆర్ ఇచ్చేందుకు ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మిలర్ల సంఘం అధ్యక్షుడు గరిపల్లి ప్రభాకర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రజిత పాల్గొన్నారు.

ప్రజా రక్షణే పోలీసుల ధ్యేయం

కోనరావుపేట, నవంబర్ 9: చట్టాలపైప ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. వట్టిమల్ల గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో యువకులు గంజాయికి అలవాటు పడకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఆపదలో ఉన్నప్పుడు 100 డయల్‌ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం అన్ని రకాల సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.


రుద్రంగిలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్

ప్రతి కుటుంబం వివరాలు సేకరించాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- తంగళ్లపల్లిలో సర్వే విధానం పరిశీలన

సిరిసిల్ల రూరల్, నవంబర్ 9 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి కుటుంబ వివరాలు తప్పనిసరిగా సేకరించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అదేశించారు. మండలకేంద్రంలో చేపడుతున్న సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల మేరకు.. సర్వే మొదలు పెట్టామన్నారు. సర్వేకు వచ్చే ఎన్యూమరేటర్లకు కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సర్వే ప్రతి పథకానికి భవిష్యత్‌లో చేపట్టనున్న ప్రణాళికలకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తహసీల్దార్ జయంత్‌కుమార్ ఉన్నారు.

గంభీరావుపేట, నవంబర్ 9 : మండలంలోని 21 గ్రామాల్లో ఇంటింటి సమగ్ర కుల గణన సర్వే ప్రారంభమైందని నోడల్ అధికారి రాఘవేందర్ తెలిపారు. మండలంలోని 21 గ్రామాల్లో 11782 ఇండ్లకు గాను 112 ఎన్యూమరేటర్లతో సమగ్ర సర్వే చేపడుతున్నామన్నారు. 10 మంది సూపర్ వైజర్లు సర్వేను పరిశీలిస్తారని నోడల్ అధికారి పేర్కొన్నారు.

ముస్తాబాద్, నవంబర్ 9 : మండలంలోని పోత్గల్ గ్రామంలో సర్వే నిర్వహించారు. సూపర్‌వైజర్ ఎల్లారెడ్డి, కార్యదర్శి ఎండీ ఆఫర్, ఎన్యుమరెటర్స్ మాధవి, లావణ్య, కాంగ్రెస్ నాయకులు ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర్మేందర్, పెద్దిగారి శ్రీనివాస్, చంద్రమౌళి, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రుద్రంగి, నవంబర్ 9 : మండలకేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను తహసీల్దార్ శ్రీలత పరిశీలించారు. ఆర్ఐ నవీన్, ఎంపీవో సుధకార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

బోయినపల్లి, నవంబర్ 9 : వరదవెల్లిలో శనివారం ఇంటింటి సమగ్ర సర్వేను ఎంపీడీవో భీమ జయశీల పరిశీలించారు. కార్యదర్శులు ఎన్యూమరేటర్లు, సిబ్బంది ఉన్నారు.

కోనరావుపేట, నవంబర్ 9 : మండలంలోని అన్ని గ్రామాల్లో 117 మంది అధికారులతో ఇంటింటా సర్వే నిర్వహించారు. వివరాలను సేకరిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో శంకర్‌రెడ్డి తెలిపారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.

వీర్నపల్లి, నవంబర్ 9: మండలంలోని నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటా సర్వేను తహసీల్దార్ మారుతిరెడ్డి, మండల ప్రత్యేకాధికారి రాందాస్, ఎంపీడీవో రఘురాం పరిశీలించారు. ఎంపీవో వజిద్, ఆర్ఐ సంతోష్, సిబ్బంది ఉన్నారు.

వేములవాడ రూరల్, నవంబర్ 9 : మండంలోని రుద్రవరం, మల్లారం తదితర గ్రామాల్లో కులగణన సర్వే ప్రారంభమైంది. మల్లారంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం పాల్గొన్నారు. రుద్రవరంలో ఎంపీడీవో మల్పోత్రా పాల్గొన్నారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ కులగణన చేపట్టారు.

లాల్‌సింగ్‌తండాలో తాగునీటి కటకట

వీర్నపల్లి, నవంబర్ 9 : మండలంలోని లాల్‌సింగ్‌తండా ఒడ్డెరకాలనీలో తాగునీటికి కోసం గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజుల క్రింద బోరు మోటర్ పని చేయకపోవడంతో జీపీ సిబ్బంది మరమ్మతులకు తీసుకెళ్లారు. మోటర్ బిగించకపోవడంతో నీటి సమస్య తీవ్రమైంది. సమీప పొలాల నుంచి నీరు తీసుకువద్దాం అంటే అక్కడ కూడా బోర్లు పనిచేయడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వారం రోజులుగా సమస్య వేదిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మహిళలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి బోరు మోటర్ బిగించాలని వారు కోరుతున్నారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 9 : దేవునిగుట్ట తండా పంచాయతీలోని చింతగుట్టతండాకు చెందిన భూక్యా బల్‌రాం(45) అప్పుల బాధతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం జరిగింది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. బల్‌రాం పలు మార్లు అప్పులు చేసి, గల్ఫ్ దేశాలకు వెళ్లి పని సరిగా లేక తిరిగి రాగా, అప్పులు రోజురోజుకూ పెరిగి ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసైన బల్‌రాం అప్పుల విశయంలో కుటుంబంలో కలహాలు మొదలయ్యాయి. దీంతో మనస్థాపం చెందిన బల్‌రాం తన పొలం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు సంబంధించిన వివరాలు సేకరించారు. మృతుడికి భార్య కమల, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చందుర్తి, నవంబర్ 9 : మండలకేంద్రంలో శనివారం రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సుద్దాల భూమయ్య బైక్‌పై ఇంటింకీ వెళ్తుండగా కోరుట్ల–వేములవాడ ప్రధాన రాహదారిపై వెళ్తున్న పల్లెవెలుగు బస్సు పుట్‌బోర్డు వద్ద ఢీకొట్టడంతో భూమయ్య తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. చికిత్స కోసం భూమయ్యను 108లో సిరిసిల్ల దవాఖానకు తరలించారన్నారు. ఈ సంఘటపై విచారణ చేస్తున్న ఏఎస్ఐ బాపు తెలిపారు.

ఎల్‌వోసీ చెక్కు మంజూరు

రుద్రంగి, నవంబర్ 9 : మండల కేంద్రానికి చెందిన ఓద్యారపు మోహన్ అనారోగ్యంతో బాధపడుతుండగా.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి రూ.2 లక్షల 50వేల ఎల్‌వోసీ చెక్కు మంజూరు చేయించారని కాంగ్రెస్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఓద్యారపు మోహన్‌కు అత్యవసర చికిత్స అవసరం ఉన్నందున ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి, నిమ్స్ దవాఖానలోని వైద్య సిబ్బందితో మాట్లాడి ఎల్‌వోసీ చెక్కు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎల్‌వోసీ మంజూరు చేయించిన ప్రభుత్వ విప్‌నకు మోహన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చేపపిల్లలను పంపిణీ చేస్తున్న జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య

మత్స్యకారులకు చేపపిల్లల పంపిణీ

కోనరావుపేట, నవంబర్ 9 : మండలకేంద్రంలో పలు గ్రామాల మత్స్యకారులకు జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య ఉచిత చేపపిల్లలను జిల్లా మత్స్యసహకార సంఘం చైర్మన్ చొప్పరి రాంచంద్రం, వైస్ చైర్మన్ అంబటి శేఖర్‌తో కలిసి పంపిణీ చేశారు. మండలంలోని 16 గ్రామాల మత్స్యసొసైటీలకు చేపపిల్లలను అందజేసి, స్థానిక మాచిన్ చెరువులో చేప పిల్లలను వదిలారు. సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం తనిఖీ

వీర్నపల్లి, నవంబర్ 9 : మండలంలోని బంజేరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ మారుతిరెడ్డి శనివారం తనిఖీ చేశారు. రైతుల